# మన నిత్య రక్షకుడు

యేసు క్రీస్తు ప్రస్తావించబడినప్పుడు, నా మనస్సు ఆకర్షింపబడుతూ, సంభ్రమిస్తూ ఉంటుంది. ఆయన పరిమాణం భూమికంటే పొడవైనది, సముద్రముకంటె వెడల్పైనది, ఆకాశముకంటె ఎత్తయినది, పాతాళముకంటెను లోతైనది (యోబు 11:8, 9 చూడు). పరిశోధనలవలన నేనాయనను కనుగొనలేను, ఆయన పరిపూర్ణతలను అంతమొందించ లేను (యోబు 11:7 చూడు).

ఏదియెలాగున్నా, అయిదు పరిధులలో, కొలతను మించిన క్రీస్తును క్షేమంగా వర్ణించ వచ్చు: (1) నిత్యత్వమునుండి సృష్టివరకు, (2) సృష్టినుండి బేత్లెహేమువరకు, (3) బేత్లెహేమునుండి పునరుత్థానంవరకు, (4) పునరుత్థానంనుండి తీర్పువరకు, మరియు (5) తీర్పునుండి నిత్యత్వంలోనికి.

## నిత్యత్వంనుండి సృష్టివరకు

పర్వతములు పుట్టకమునుపు, భూమియు, భూలోకమును, పుట్టింపబడకమునుపు, నిత్యత్వమునుండి యేసు క్రీస్తు సజీవమై, బలముగలవాడై రెండంచులుగల ఏ ఖడ్గానికన్నా వాడిగా ఉన్నాడు (కీర్తన. 90:2; హెబ్రీ. 4:12). ఆయన దృష్టికి మరుగైనది ఏదియులేదు, ఆయన యెదుట సమస్తమును స్పష్టంగా కన్పిస్తున్నాయి (హెబ్రీ. 4:13). పురాతన కాలము మొదలుకొని శాశ్వత కాలమువరకు ఆయన నిలిచేయున్నాడు (మీకా 5:2). ఆయన ధనవంతుడై యుండినప్పుడు, తండ్రి వద్ద తాను ఏ మహిమను అనుభవించాడో, భూమిమీదనున్న ఆ కొద్ది దినాల కాలంలో ఆయన జ్ఞాపకం చేసికొన్నాడు (యోహాను 17:5; 2 కొరింథీ. 8:9). యేసు క్రీస్తు కాలపరిమితి లేనివాడై ఉండి, నిన్న, నేడు, నిరంతరం ఏకరీతిగానున్నవాడైయున్నాడు (హెబ్రీ. 13:8). ఆయన “నిత్యుడగు తండ్రి” అని చెప్పబడ్డాడు.[1]

యేసు క్రీస్తు ప్రభువు.[2] ఇది నిజమైయుండగా, ఆయన సృజింపబడినవాడు అని చెప్పడం చిన్న దోషం కాదు. తండ్రిచేత క్రీస్తు ఒక ఈయాన్ లేక “డివైన్ ఎమనేషన్” చేయబడ్డాడనే జ్ఞానతత్వవాదుల భావన, యేసు, ప్రభువు అనే వాస్తవంతో అది ఏకీభవించదు. కొలస్సీ. 1:15 ప్రకారం ఆయన “సర్వసృష్టికి ఆదిసంభూతుడు” అనే విషయాన్ని, ఆయన సృష్టింపబడినవాటిలో మొదటివాడని వ్యాఖ్యానించ కూడదు. ఇది నిజమైయుంటే, ఆయనను ఆయనే సృష్టించుకున్నవాడుగా ఉంటాడు, ఎలాగంటే, “సర్వమును ఆయనయందు సృజింపబడ్డాయి” మరియు ఆయన “అన్నిటికంటె ముందుగా ఉన్నవాడు” (కొలస్సీ. 1:16, 17). గనుక, “ఆదిసంభూతుడు” అని కొలస్సీ 1:15లో ఉన్నది విశేష రూపంగా చెప్పబడినదైయుండాలి, అది అంతస్థును లేక స్థితిని[3] సూచించేదే

గాని, ప్రభువు యొక్క ఆదిని సూచించేది కాదు. క్రీస్తు ప్రధాని, ఏలిక, సృజింపబడిన వాటన్నిటికంటే ఘనుడైయున్నాడు (కీర్తన. 89:27 చూడు). లేనట్లయితే, యేసు తానే సృజింపబడినవాటిలో ఒకటైయుండేవాడే, మరియు, "సమస్తము ఆయన మూలముగా కలిగెను, కలిగియున్న దేదియు ఆయన లేకుండ కలుగలేదు" అని యోహాను చెప్పింది నిజం కాకుండపోయేదే (యోహాను 1:3).

ఒక మత శాఖ జ్ఞానతత్వవాదుల అడుగుజాడల ననుసరిస్తూ, క్రీస్తును తయారు చేయబడ్డ దేవతగాను, తక్కువైన దేవుడుగాను చేసింది.[4] కొలస్సీ. 1:18లోని "ఆది" అనే పదాన్ని చూచి క్రీస్తుకు ఆరంభముందని అపార్థం చేసికొన్నది. క్రీస్తుకు ఆరంభంలేదు, ఆయన ఆరంభించినవాడు, మొదలు పెట్టినవాడు. మూలాధారమైనవాడు, సమస్తాన్ని సామర్థ్యంగా చేయడానికి కారణ భూతుడని సందర్భం చెప్పుతుంది.[5]

ఈ మతశాఖ, ప్రకటన 3:14లోని "ఆది" అనే పదాన్ని కూడా, ప్రభువైన యేసు యొక్క నిత్య స్వభావాన్ని నిరాకరించే ప్రయత్నంలో తప్పుగా ఉపయోగిస్తుంది. ప్రభువైన యేసు, సృష్టిని ఆరంభించినవాడని అనడానికి బదులుగా, దేవుని సృష్టిలో మొట్ట మొదట ఆరంభమైనవాడు అని చెప్పువాడు తండ్రియైన దేవునికి కూడ ఆరంభం ఉంది అని అనవలసిందే. ఎందుకంటే, ప్రకటన 21:6లో ఆయనను గూర్చి ప్రస్తావించినప్పుడు అదే పదం ఉపయోగింపబడింది.[6] అంతేకాదు, ప్రభువైన యేసుకు ఆరంభముంది అనేది తండ్రికి ఆరంభాన్ని ఆపాదించడం మాత్రమే కాదు, సందర్భానుసారంగా వారిద్దరికిని అంతముందని ఆరోపిస్తుంది.[7] తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ అనేవారు నిత్యులు అని చూచినప్పుడు, బైబిల్ లేఖనాలన్నీ క్రమంగా సమన్వయమౌతాయి.[8]

యేసు ఆదియందు దేవునితో కూడ ఉండడం మాత్రమే కాదు, ఆయనే దేవుడు అన్నది ఆయన నిత్యత్వాన్ని ప్రశ్నించలేనిదిగా చేస్తుంది (యోహాను 1:1). యేసు దేవునితో కూడా ఉండి, ఎలా దేవుడైయున్నాడో వివరించడం అసాధ్యం. అది గణిత శాస్త్రంవలన కాదు, విశ్వాసంచేతనే ఒకటి మూడు, మరియు మూడు ఒకటియని ఒక వ్యక్తి అంటాడు (ద్వితీయో. 6:4; హెబ్రీ. 1:8; అపొ. 5:3, 4). ఒకే స్వభావముగల ముగ్గురు కలిసి ఒక దైవమైయున్నారు, అయినా, ప్రతి ఒక్కరికి వారి సొంత మనస్సు ఉంది (రోమా 8:27; ఫిలిప్పీ. 2:5). ముగ్గురు ఏకమైయున్నారు అనేది బైబిలు ప్రకారం వాదాతీతమైనది, కాని మానవ మాత్రునివలన వివరించ వీలుకానిది. అధికారంలో క్రీస్తు తండ్రికి లోబడినవాడైనా ("నా తండ్రి నా కంటె గొప్పవాడు"; యోహాను 14:28), స్వభావంలోను, ఉనికిలోను లోబడినవాడుకాడు ("నేనును నా తండ్రియు ఏకమై యున్నాము"; యోహాను 10:30). వాస్తవంగా (సబ్‌స్టెన్స్‌లో; సారంలో) ఆయన తండ్రికి సమానుడైయున్నాడు, అందువలన ఆయన "దేవుడని," "బలవంతుడగు దేవుడని" పిలువబడ్డాడు (ఫిలిప్పీ. 2:6; యెషయా 9:6).

ప్రభువైన యేసు తండ్రికి లోబడిన కారణాన, కొందరు ఆయన నిత్యత్వాన్ని కాదనడం మాత్రమే గాకా, "ఆయన దేవుని మహిమయొక్క తేజస్సును, ఆయన తత్వము యొక్క మూర్తిమంతమునైయున్న" సంగతిని లేదంటున్నారు (హెబ్రీ. 1:3). అలెగ్జాండ్రియాలోని ఏరియస్ అనేవాడు నాల్గవ శతాబ్దంలో, ప్రభువైన యేసు యొక్క తత్వం (ఉనికి)

(Gk.: *ousios*) తండ్రియొక్క స్వభావం (Gk.: *homo*) లాంటిదే అనే వాస్తవాన్ని ఒప్పుకొనడానికి నిరాకరించి, పోలినవాడని (Gk.: *homoi*) అన్నాడు. దానికి ఫలితంగా ప్రభువైన యేసు నరునికంటె ఎక్కువవాడును దేవునికంటె తక్కువవాడును అయ్యున్నట్టు అతడు ఉద్దేశించాడు. అథనాసియస్ ఏరియస్‌ను వ్యతిరేకించి, "ఎసెన్స్" లేక "సబ్‌స్టెన్స్" (సారం) (Gk.: *hupostasis*) అని హెబ్రీ. 1:3లో దాన్ని నొక్కి పలికి, దేవుడు ఎలాటి వాడో యేసును అట్టివాడే (Gk.: *homoousios*) గాని ఆయన కేవలం పోలినవాడు (Gk.: *homoiousios*) కాదని స్థిరంగా చెప్పాడు. అందువలన గ్రీకు పదంలోని ఉచ్చరణలో "*i*" అనే అక్షరం ఉంచడం లేక తీసివేయడం అయితే, సిద్ధాంత విషయంలో సృష్టియా లేక సృష్టి కర్తయా, మానవత్వము మరియు దేవత్వము అనేవాటి మధ్య వ్యత్యాసమైయుంది.

"దేవుని కుమారుడు" అనే ప్రయోగాన్ని జాగ్రత్తగా చదవాలి, ఎందుకంటే దేవుడు కుమారుని కన్నాడంటే, అప్పుడు కుమారుడు తప్పక తండ్రికంటే చిన్నవాడైయుండాలి, గనుక నిత్యుడు కాకుండాలి. పుట్టిన క్రీస్తు నిత్యుడగు క్రీస్తయి ఉండ వీలులేదు. "యుగము లన్నిటికంటె ముందుగా పుట్టినవాడన్నా" లేక "నిత్య వంశము" ఆది, అంతములేని కొనసాగే విధానమని చెప్పినా ఈ సమస్య పరిష్కారం కాదు. బైబిలు లేఖకులు ఈ అన్వయాన్ని హేతుబద్ధం చేయనక్కరలేదు, ఏలయనగా యేసు తన సృష్టికి ముందటి ఉనికిలో పుట్టినవాడని[9] వారు ఎన్నడూ చెప్పలేదు.

ప్రభువైన యేసు బేత్లెహేములో జన్మించినపుడు ఆయన పుట్టినవానిగా బైబిలు లేఖకులు అన్నారు. ఈ వాస్తవాన్ని బట్టి ఆయన "దేవుని కుమారుడని" పిలువబడి నట్టున్నాడు (లూకా 1:35). అంతే కాదు, ప్రభువు మృతులలోనుండి లేపబడి పరలోకమందు మహిమపరచబడినప్పుడు, అలంకారికంగా కూడా ఆయన దేవుని కుమారుడనబడ్డాడు (అపొ. 13:30–35; హెబ్రీ. 1:3–5; 5:5). భౌతికంగాను, అలంకారికంగాను ఆయన సరిగా "దేవుని కుమారుడు" అనబడ్డాడు గాని; సృష్టికి ముందటి ఆయన ఉనికిలో ఆయన ఆ బిరుదుతో లేక పేరుతో పిలువబడలేదు. సృష్టికి ముందు వారిది తండ్రి/కుమారుల బాంధవ్యమైయుంటే, కుమారుడు తండ్రియంత వయస్సుగలిగి యుండేవాడు కాదుగదా! పైగా, సృష్టికి ముందు కుటుంబం ఉన్నట్టయితే, మరి ఆయనకు తల్లి ఎవరు అనే ఆశ్చర్యం కలిగేదే, మరియు పరిశుద్ధాత్ముడు కుటుంబంతో ఎలాంటి బంధుత్వం కలిగి ఉండేవాడో. సృష్టికి ముందు "యేసు దేవుని కుమారుడు" కాకపోయి నట్లయితే ఈ కష్టమైన ప్రశ్నలు తొలగిపోతాయి.

ఇప్పుడు యేసు దేవుని కుమారుడనబడ్డాడు, ఈ వాస్తవాన్ని పాపులు ఎరిగి, తమ పూర్ణహృదయంతో విశ్వసించాలి (రోమా 10:9, 10). ఎప్పుడు, లేక ఏ విధంగా ప్రభువైన యేసు ఆ బిరుదుకు వారసుడయ్యాడు అనే సంగతిని తెలిసికోనవసరం లేదు. ఏది యెలాగున్నా, యిట్టి ప్రశస్తమైన అర్థసహితమైన దేవత్వంలోని బాంధవ్యాన్ని ఈ బిరుదు వ్యక్తపరచుతుందని ప్రతి పాపియు తెలుసుకొని ప్రశంసించవచ్చు. తన ప్రియునియందు తండ్రికి ఉన్న ప్రేమను బట్టి మనమందరం ఆనందింపవచ్చు.

దేవునికంటె దేవుని కుమారుడు తక్కువవాడు కాదనేది అనేక మందికి అడ్డురాయి గాను అడ్డుబండగాను నిలిచిపోయింది (రోమా 9:33). "ఆయన సత్ పురుషుడు" అనే

విషయాన్ని యూదులేమి, లిబరలిస్టులు కూడా సమ్మతిస్తారు కాని, ఆయన దైవత్వం విషయంలో తప్పు అంచనాలు వేస్తారు (యోహాను 7:12).

అయితే, అనేకులు (యూదులు, జ్ఞానతత్వవాదులు, ఏరియన్స్ మరియు యితరులు) ప్రభువైన యేసును దేవునికంటె తక్కువవానిగా చేస్తారు. మరి కొందరైతే దాన్ని తీవ్రంగా వ్యతిరేకించి, తండ్రియైన దేవునికిని, కమారుడైన దేవునికిని మధ్య వ్యత్యాసాన్ని గుర్తించ నిరాకరిస్తారు. మూడవ శతాబ్దంలో (Monarchians) మోనార్కీయులు కుమారుడే తండ్రియని (యోహాను 10:30; 14:9లను అపార్థం చేసి) స్థిరపరచనారంభించారు. వారు ప్రభువైన యేసును "విశ్వానికి దేవుడును తండ్రియునైయున్నట్టు" పిలిచారు.[10] "పాట్రిపాసియన్స్" (Patripassians) అనే ఒక గుంపు "తండ్రి సిలువపై శ్రమ అనుభవించి మరణించినట్టు" బోధించారు. ఆ భావనలోని కొంత భాగాన్ని మూడవ శతాబ్దంనుండి నేటి శతాబ్దానికి తరలించి, మత శాఖకు చెందిన గుంపు వారి విశ్వాసంలో దైవత్వంలో ఒకే వ్యక్తి ఉన్నట్టు బోధించుతూ నమ్ముతున్నారు. అనేక లేఖన భాగాలను దురుపయోగం చేస్తూ, కుమారుడు తండ్రికి ఏమాత్రం వేరైనవాడు కాదు అని వారు నమ్ముతారు.[11]

## సృష్టినుండి బేత్లెహేమువరకు

"నరులను చేయుదము" అనే ప్రతిపాదనలో (ఆది. 1:26), సృష్టి నిర్మాణంలో కనీసం ఒక దైవికమైన సహాయకుడు ఉన్నట్టు స్పష్టమౌతుంది. పాత నిబంధన లేఖన భాగాల్లో చెప్పబడినట్టు ఒక సహాయకుడు ఆత్మయైయున్నట్టు స్పష్టమౌతుంది (ఆది. 1:2; 33:4; కీర్తన. 104:30; మరియు యోబు 26:13ను కూడా చూడు; KJV). ఎక్కువ గట్టిగా నొక్కి చెప్పబడ్డ మరియొక సహాయకుడు వాక్యముగా గుర్తింపబడ్డవాడు, యేసు క్రీస్తు:

> ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను. ఆయన ఆదియందు దేవునియొద్ద ఉండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను, కలిగియున్నదేదియు ఆయన లేకుండ కలుగలేదు (యోహాను 1:1–3; హెబ్రీ. 1:1–3ను కూడా చూడు).

శరీరధారియై వచ్చినవాడు వాక్యము, *Logos* అని యోహాను చేసిన ప్రకటనలోని సమాచారాన్ని గ్రహించడానికి వేలకొలది మనస్సులు తంటాలుపడ్డాయి. ఒకే వచనంలో ఆయన దేవుడుగా గుర్తింపబడ్డాడు, దేవునినుండి వేరుగా చూపబడ్డాడు. *Logos* (లోగోస్) లేకుండ ఏదియు చేయబడలేదు. ఆ మాటకు అర్థమేమి? ఒక సాధారణమైన నామ వాచకంగా, ఒక భావనను వ్యక్తపరచడానికి పలుకబడిన శబ్దమైయుండాలి, వినబడే శబ్దాన్ని ఊహించడం అనవసరం, అయితే (మానవ కార్యకలాపాల పదాలలో) అది ఈ ప్రతిపాదనలలో సూచింపబడి ఉండవచ్చు:

> ఆయన మాట సెలవియ్యగా దాని ప్రకారమాయెను;
> ఆయన ఆజ్ఞాపింపగానే కార్యము స్థిరపరచబడెను (కీర్తన. 33:9).

యెహోవా వాక్కుచేత ఆకాశములు కలిగెను,
ఆయన నోటి ఊపిరిచేత వాటి సర్వసమూహము కలిగెను (కీర్తన. 33:6).[12]

గనుక, యోహాను యొక్క అధికారం మీద ఆధారపడి, కీర్తన. 33:6లోని దావీదుయొక్క ప్రకటనను లోపం లేకుండ యిలా చదువవచ్చు:

యెహోవా లోగోస్ చేత ఆకాశములు కలిగెను, ఆయన నోటి ఊపిరిచేత వాటి సర్వసమూహము కలిగెను.

ఏదియెలాగున్నా, *Logos* అని వర్ణింపబడింది పలుకబడిన శబ్దం మాత్రమే కాదు: ఆయన దేవుడు కూడా.

బహుశా *Logos* అనే పదం విస్తృతత గలదైనందున ప్రభువైన యేసుకు *logos* అనే పేరు పెట్టబడియుండవచ్చు. నోటితో పలుకబడిన శబ్దము ఒక ఆలోచనను, భావాన్ని తెలిపినట్టు, *logos* కూడా ఆలోచనను, రీజన్ను సూచిస్తుంది. తత్వశాస్త్రంలో, *logos* అనేది విశ్వం వెనుకనున్న న్యాయపూరితమైన సూత్రమైయున్నట్టు నిర్వచింపబడింది. అది ప్రభువైన యేసుకు వర్తింపజేయబడినప్పుడు, ఆలోచన, రీజన్, దేవుని జ్ఞానమైయుంది. *Logos* గా యేసు రీజన్, జ్ఞానముల, వ్యక్తీకరణయైయున్నాడు.

సృష్టిలో జ్ఞానము, వివేచన, ఆలోచన, అనేవాటిని లోగోస్ ప్రదర్శించడం, మాత్రమేగాక, సృష్టి అనంతరం, పాత నిబంధన రచనలను ప్రేరేపించిన, అసలైన రచయితగా కొనసాగించినట్టున్నాడు. క్రీస్తుయొక్క ఆత్మ ప్రవక్తలలో ఉంది (1 పేతురు 1:10, 11). దావీదు ఈ విధంగా వ్యక్తపరచినా, దావీదును ప్రేరేపించినవాడు క్రీస్తే:

యెహోవా ఆత్మ నా ద్వారా పలుకుచున్నాడు, ఆయన వాక్యము (Logos) నా నోటనున్నది (2 సమూ. 23:2).[13]

ప్రభువైన యేసు, సృష్టినుండి బేత్లెహేమువరకు విశ్వాన్ని నిర్మించిన Logosను, ప్రవక్తలను ప్రేరేపించిన Logos ను మాత్రమే అయ్యుండక, ఆయన ఇశ్రాయేలీయులను "వెంబడించిన ఆత్మసంబంధమైన బండయునైయున్నాడు." ఆయన ద్వారా వారి దాహము తీర్చబడింది (1 కొరింథీ. 10:4).

చివరిగా, నిరీక్షించినవారి ఆశాజ్యోతులను వెలిగించబడడానికి, "రాబోవువాడు" అనే ప్రత్యేకమైన ప్రయోగంతో ఆయన వర్ణింపబడ్డాడు (కీర్తన. 118:26; మత్తయి 11:3; 21:9లను చూడు).

## బేత్లెహేమునుండి పునరుత్థానంవరకు

కాలము సంపూర్ణమైనప్పుడు, వచ్చునని వాగ్దానం చేయబడిన ఒకరు, "పరలోకం నుండి దిగివచ్చారు" (యోహాను 6:51; గలతీ. 4:4). గతంలో పరలోకమందున్న ఆత్మసంబంధమైన లోగోస్ (Logos) నరుల మధ్య రక్తమాంసాలలో అవతరించాడు

(యోహాను 1:14). భౌతికంగా ఆయన స్త్రీ సంతానమై, అబ్రాహాము సంతానమై, దావీదు సంతానమై ఉండాలని సంకల్పించాడు (ఆది. 3:15; 22:18; 2 సమూ. 7:12-14 చూడు). ఆయన కన్య గర్భమందు జన్మించాలని[14] కూడా దేవుడు సంకల్పించింది అంత అప్రాముఖ్యమైనది కాదు.

తండ్రి లేకుండ (*parthenogenesis*) బిడ్డ జన్మించడం అసాధ్యమనే ప్రకృతి వాదుల యొక్క ఒత్తిడివలన కొందరు విశ్వాసులు బలహీనపడ్డారు. ఏదియేలాగున్నా, వాస్తవ విషయంలో, యిద్దరు తల్లిదండ్రులకు బిడ్డ ఎలా జన్మిస్తాడన్న సంగతిని ప్రకృతి వాదులు నిజంగానే వివరించలేరనుకో (ప్రసంగి. 11:5), తల్లిదండ్రుల్లో ఒకరి ముచ్చటనుగూర్చి ప్రక్కనపెట్టి ఒకరివలననే జన్మించాడన్న దాన్నికూడ వివరించలేదు. ఒకవేళ యేసు ఇద్దరు జననీ జనకులకు జన్మించియున్నట్టయితే, మనకువలెనే ఆయన కూడా దేవుడై ఉండేవాడు కాడు. ఒకడు యేసునందు విశ్వాసముంచి, ఆయన కన్య గర్భంలో జన్మించాడని నమ్మనట్లయితే, యేసును సంపూర్ణమైన నరుడుగానే నమ్ముతానని అతడంటున్నాడు. ఆయన కేవలం నరమాత్రుడే అయ్యుంటే, మన రక్తంలో ఎలాగో ఆయన రక్తంలోను అలాగే రక్షించగల శక్తి ఉండేది కాదు. దానికి తోడు, ఆయన కేవలం నరమాత్రుడే అయ్యుంటే, ఆయన మృతులలోనుండి లేపబడడానికి గాని, యింకా ఎవరినైనా లేపడానికిగాని శక్తికలిగియుండేవాడు కాడు. అందువలన, క్రీస్తు యొక్క దైవత్వము ఆయన కన్య గర్భమందు జన్మించుటతో ముడివేయబడియుంది. కన్య గర్భమందలి జన్మ లేని క్రైస్తవ్యము, రక్తము ద్వారా రక్షణలేని, పునరుత్థానము లేని మతముగా నిలిచిపోయేదే. అది ఈ జీవితకాలంమట్టుకే నిలిచిపోయే సామాజిక సువార్తగా మిగిలిపోయేదే.

యేసు యొక్క దైవత్వం దైవికమైన (నరమాత్రుడుకాని) తండ్రిని ఆయన కలిగి యున్నాడనే దానిమీదను "దేవుని కుమారుడు" (లూకా 1:35) అని ఆయన పిలువబడ్డ ప్రాముఖ్యత మీదను ఆధారపడియున్నట్టు స్పష్టమౌతుంది. అదే సమయంలో, ఆయన "మనుష్యకుమారుడని" పిలువబడడంలోని ప్రాముఖ్యతను యేసు యోచించి, అన్నిటికంటె ఎక్కువగా, ఎనభైరెండు సార్లు ఆయన దాన్ని ఉచ్చరించాడు. మనుష్య కుమారుడుగా ఉండి, ఆయన నరుడుగా సర్వలోక పాపముల కొరకు చిందించే రక్తముగలవాడైయున్నాడు (మత్తయి 26:28; హెబ్రీ. 2:9; 9:22; 1 యోహాను 2:2). మనుష్య కుమారుడుగా, మానవ బలహీనతలపట్ల తాలిమి చూపగలవాడైయున్నాడు (హెబ్రీ. 2:17, 18; 4:15). ఆయన దైవికమైన మనుష్య కుమారుడైయున్నందున, ఆయన మర్త్యుడేగాని, మరణిం చడంలో ఆయన మృతిని గెలువగలవాడై ఉన్నాడు (యోహాను 11:25-27; 14:19; 2 తిమోతి 1:10).

దేవుడు నరరూపు దాల్చడమనేది బహు చిన్నతనంగా కొందరు తలంచారు. ఉదాహరణకు, జ్ఞానతత్వవాదులకు, శరీరము తప్పనిసరియైన చెడుగైయుంది. వారి ప్రకారం దేవుడే నరరూపు దాల్చలేదు, కాని బాప్తిస్మం పొందిన సమయంలో యేసు అనే నిజమైన మనిషి మీదకు వచ్చి, సిలువ వేయబడ్డ తరువాత వెళ్లిపోయాడు. జ్ఞానతత్వ వాదులలో డొసిటిక్స్ అయితే, ప్రభువైన యేసుయొక్క మానవత్వాన్ని కాదన్నారు, ఆయన

జననము, మరణములనేవి కేవలం ప్రత్యక్షతలేయని, అవి నిజం కాదని, ఆయన కేవలం భూతమేనని వారు తలంచారు.[15] కొందరు అవిశ్వాసులైతే ప్రభువైన యేసును పూర్ణంగా కట్టుకథగా చేశారు; వారు అలాగు చేయడంలో జార్జి వాషింగ్టన్, జూలియస్ సీజర్, మహాత్మ గాంధీ, మహా అలెగ్జాండరులాటివారిని కట్టుకథలుగా చేయడం సులభమనే వాస్తవాన్ని వారు అంగీకరించాలి. తత్ ఫలితంగా, క్రీ. శ. మొదటి శతాబ్దపు నజరేయుడగు యేసు భౌతికమైన వ్యక్తియనే వాస్తవాన్ని ఎక్కువమంది అవిశ్వాసులు ప్రశ్నించరు.

సమస్త వివాదాలను మించి, తరువాత దైవభక్తిని గూర్చిన మర్మము గొప్పదైయుంది (1 తిమోతి 3:16). దేవుడు నరరూపు ఎలా దాల్చగలిగాడు తిరిగి ఆయన ఎలా మహిమ లోనికి చేర్చుకొనబడ్డాడు అనే వాస్తవాలను ఎవడూ వివరించలేడు. కేవలం వాటిని నమ్మ వలసిందే: "దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తు యేసను నరుడు" (1 తిమోతి 2:5). ఆయన దేవుని వద్దనుండి వచ్చాడు, తన నివాస స్థలానికి తిరిగి వెళ్లడానికి మార్గం ఆయనకు మాత్రమే తెలుసు: "నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు" (యోహాను 14:6).

## పునరుత్థానమునుండి తీర్పువరకు

భౌతికమైన తన శరీరమరణమును దాటి, పరలోకమందు తండ్రితో తిరిగి మహిమ పరచబడే స్థితికొరకు యేసు ఎదురు చూచాడు (యోహాను 17:5). "తన ఎదుట ఉంచబడిన ఆనందముకొరకై" అవమానమును నిరక్ష్యపెట్టి, ఆయన సిలువను సహించాడు (హెబ్రీ. 12:2). మరణమనే బలవంతుని యింట జొచ్చి, అక్కడ ఆయన దాదాపు మూడు దినాలు వసించాడు – నిజంగా మరణాన్ని పరీక్షించడానికి. అప్పుడు ఆయన పాతాళంయొక్క తాళపు చెవిని స్వాధీనం చేసికొన్నాడు. "మరణముయొక్క బలముగల వానిని, అనగా అపవాదిని మరణముద్వారా నశింపజేయుటకును, జీవితకాలమంతయు మరణ భయము చేత దాస్యమునకు లోబడినవారిని విడిపించుటకును" ఆయన ఈ కార్యాన్ని జరిగించాడు (హెబ్రీ. 2:14, 15; ప్రకటన 1:17ను కూడా చూడు). ఈ విధంగా, ఆయన "మరణమును నిరర్థకము చేసి జీవమును అక్షయతను సువార్తవలన వెలుగులోనికి తెచ్చెను" (2 తిమోతి 1:10).

ఆయన మృతులలోనుండి లేచుటవలన దేవుని కుమారుడని ప్రభావముతో నిరూపింప బడ్డాడు (రోమా 1:4). కీర్తన. 2:7లో దాఖలు చేయబడిన దేవుని ఆశ్చర్యకరమైన సంతోషం పునరుత్థానపు ఆదివారం (ఎప్రిల్ 9, క్రీ.శ. 30)న నెరవేర్చబడింది: "నీవు నా కుమారుడవు, నేడు నేను నిన్ను కనియున్నాను." యేసు క్రీస్తు నిత్యత్వంనుండి సృష్టివరకు గాని, సృష్టినుండి బేత్లెహేమువరకుగాని దేవుని కుమారుడనబడలేదు. బేత్లెహేమునుండి ఆయన దేవుని కుమారుడు మరియ యొక్క శిశువు మరియు తండ్రి యొక్క ఆత్మకు చెందినవాడు (లూకా 1:35). అప్పుడు కూడా, కీర్తన 2:7 భావంలో ఆయన దేవుని కుమారుడు కాడు. భౌతికంగా, కన్యకద్వారా, ప్రభువైన యేసు దేవుని కుమారుడైన పిమ్మట, దేవుడు ఆయనను మృతులలోనుండి లేపాడు (అపొ. 13:33). అప్పుడు మాత్రమే, "నీవు నా కుమారుడవు; నేడు నేను నిన్ను కనియున్నాను" అని రెండవ కీర్తనలో వ్రాయబడినది నెరవేర్చబడింది.

అది ఆ విధంగా ఎలాగైయుంటుంది? జన్మ సమయంలోని ప్రకటనను పునరుత్థానం ఎలా క్వాలిఫై చేస్తుంది? అక్షరార్థంగా, ప్రవక్త యొక్క మాటలు అర్థవంతంగా కన్పించవు. అలంకారికంగా మాత్రం అవి రమ్యంగా కన్పిస్తాయి. శిశువు యింటికి అరుదెంచిన దానికి మించి సంతోషమైన ప్రకటన వేరే ఉండదు. దానికి సరిపోతే, తనను ఒక తండ్రికి పోల్చుకుంటాడు. ప్రభువైన యేసు మరణమును జయించడమనే దానికి మించిన సంతోషకరమైన ప్రకటన దేవుడు చేయలేదు. మరణము ఆయన మీద యిక మీదట పెత్తనం చేయలేనందున యేసు మనకు అగ్రేసరుడైయ్యాడు. అప్పుడు తాను ఏ మహిమ కొరకు ప్రార్థించాడో, ఆ "తన మహిమలో" ఆయన ప్రవేశించగలడు (రోమా 6:9; హెబ్రీ. 6:20; లూకా 24:26).

(ఆయన ఆరోహణమైన) ఒలీవ కొండకును, పరలోకానికిని మధ్య మేకుల గురుతులతోనున్న తన భౌతిక దేహాన్ని ప్రభువు వదలివేశాడు. రమారమి ముప్పైమూడేండ్లకు పూర్వం పరలోకాన్ని వీడనప్పుడు ఉన్న స్థితికి ఆయన మరల చేరుకున్నాడు (1 కొరింథీ. 15:50). ఒక శతాబ్దంలో మూడవ భాగం మానవ రూపులో గడిపినా, అంతటి దీనమైన స్థితికి ఆయన మరి ఎన్నడు రాడు (2 కొరింథీ. 5:16). ఆలాగున కీర్తన. 2:7 పునరుత్థాన మందు నెరవేర్చబడింది.

లేఖనాలు యింకా ఎక్కువ సమాచారమందిస్తాయి. ఆరోహణం (మే 18) తరువాత పది దినాలకు పెంతెకొస్తు దినాన (మే 28), యేసు ప్రభువుగాను, క్రీస్తుగాను నియమింప బడ్డాడు. ఆ దినమున ఆయన సంఘానికి శిరస్సుగాను, మెల్కిసెదెకు క్రమములో ప్రధాన యాజకుడు అయ్యాడు. ఆత్మసంబంధమైన దావీదు సింహాసనం మీద కూర్చుండ బెట్టబడినవాడై, రాజులకు రాజుగాను, ప్రభువులకు ప్రభువుగాను కిరీటం ధరింప జేయబడ్డాడు. మరలా ఆ దినమున, "నీవు నా కుమారుడవు, నేడు నేను నిన్ను కనియున్నాననే" శబ్దం పరలోకంనుండి పలికింది (అపొ. 13:33; హెబ్రీ. 1:1-5; 5:5, 6; ఎఫెసీ. 1:20-23ను కూడా చూడు). పునరుత్థాన దినమందు ఎలాగో, ఆరోహణమైన దినమందును ఆలాగే: కుమారత్వమనేది భౌతికమును, అక్షరార్థమునుగాక అలంకార రూపమైనదియు లోతైన భావం గలదియునైయుంది. లోకముయొక్క నిత్య గమ్యము యేసు దేవుని కుమారుడనే గొప్ప సత్యం మీద ఆధారపడియుంది.

పెంతెకొస్తు దినం మొదలుకొని లోకాంతంవరకు, పరలోకమందును, భూమిమీదను సర్వాధికారము ఆ కుమారుని చేతికి అప్పగింపబడింది. ప్రధానులు, అధికారులు, శక్తులు ఆయనకు లోబరచబడ్డాయి (మత్తయి 28:18; 1 పేతురు 3:22). అన్ని నామములకంటె పైనామము - పరలోకములోగాని, భూమిమీదగాని, భూమి క్రిందగాని ఆయనకే యివ్వబడింది (ఫిలిప్పీ. 2:10). పెంతెకొస్తునుండి తీర్పు దినమువరకు గల కాల పరిమితిలో, తండ్రి కూడా అంత గొప్ప ప్రాధాన్యతను తీసికోలేదేమో అన్నట్టు అన్పిస్తుంది. "కుమారుని ఘనపరచనివాడు ఆయనను పంపిన తండ్రినికూడా ఘనపరచడు" (యోహాను 5:23). "ఆయనయందు సర్వ సంపూర్ణత" నివసించవలెనని తండ్రి అభీష్టమయ్యింది (కొలస్సీ. 1:19). క్రీస్తుకు అన్నిటిలో ప్రాముఖ్యము కలిగియుండుటకు (కొలస్సీ. 1:18). యథార్థ హృదయం గలవారును, సద్భావము గలవారును తమ ప్రతి ఆలోచనను క్రీస్తునకు

లోబరచుతారు (2 కొరింథీ. 10:5). జనులకు ధ్వజముగానుండునట్లును, జనములకు నాయకుడుగాను, సైన్యాధిపతిగాను తండ్రియైన దేవుడు క్రీస్తు ప్రభువును నియమించాడు (యెషయా 11:10; 55:4).

ప్రభువైన యేసు యొక్క అత్యున్నతమైన ఆధిపత్యము క్రింద, ఆయన మధ్యవర్తిత్వము ద్వారానే పాపులు దేవుని సమీపించాలి. పైగా, క్రైస్తవులు వారి పాపక్షమాపణను వారి ఉత్తరవాదిగానున్న ఆయన ద్వారానే పొందాలి (1 తిమోతి 2:5; 1 యోహాను 2:2). తన సొంత వారికి స్థలములను సిద్ధపరచేవాడుగా ఆయన చూపబడ్డాడు (యోహాను 14:1–3). చివరిగా, మనుష్యులందరు ఆయన ఎదుట తీర్పుకై నిలబడతారు – అది తండ్రియెదుట కాదు, పరిశుద్ధాత్మయెదుట కూడా కాదు, కాని క్రీస్తుయెదుటనే – దానికై దేవుని సంకల్పంలో ఒక దినము నియమించబడింది (అపొ. 17:30; యోహాను 5:22; 2 కొరింథీ. 5:10).

## తీర్పునుండి నిత్యత్వంలోనికి

తీర్పు తరువాత, సర్వ సైన్యాధిపత్యం యొక్క స్థితి తిరిగి తండ్రికి అప్పగించబడుతుంది. అప్పుడు కుమారుడు తానే, జనులందరితోకూడా, దేవుడు సర్వములో సర్వమగు నిమిత్తము తనకు సర్వమును లోబరచిన దేవునికి లోబడును (1 కొరింథీ. 15:24). ఈ అధికారపు మార్పిడి ఎంతటి మెల్లగా జరుగుతుందంటే, ఆ మార్పు జరిగినట్టు కూడా కన్పించదు, ఎందుకంటే నిత్యత్వమంతటిలో కుమారుడు (లూకా 1:33; హెబ్రీ. 1:8) మరియు పరిశుద్ధులును (ప్రకటన 3:21; 22:3–5) తండ్రితో కూడా ఏలికలై ఉంటారు. "ఆహా, దేవుని బుద్ధి జ్ఞానముల బాహుళ్యము ఎంతో గంభీరము; ఆయన తీర్పులు శోధింప నెంతో అశక్యములు; ఆయన మార్గములెంతో అగమ్యములు … యుగములవరకు ఆయనకు మహిమ కలుగును గాక. ఆమెన్" (రోమా 11:33, 36).

---

సూచనలు

[1]*'abi' ad* (అని యెషయా 9:6 మాటలు హెబ్రీలో 5వ వచనంలో ఉంది). "నిత్యుడగు తండ్రి"యని తర్జుమా చేయబడింది, ఎక్కువ నిక్కచ్చిగా "నిత్యత్వపు తండ్రి"యని తర్జుమా చేయబడాలి. [2]YHWH అనే పదానికి "Jehovah" అనేది సరియైన తర్జుమా కాదు సజీవుడును సత్యవంతుడునైన దేవునికి American Standard Version ఉపయోగించిన పదమది. యెషయా 44:6లో వలె: "ఇశ్రాయేలీయులకు రాజైన యెహోవా వారి విమోచకుడైన సైన్యములకధిపతియగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు నేను మొదటివాడను కడపటివాడను నేను తప్ప ఏ దేవుడును లేడు." క్రొత్త నిబంధనలో ఈ పదాలలో యేసు గుర్తించబడ్డారు. NASBలో "ప్రభువు" అని ఉంది (యెషయా 40:3ను మత్తయి 3:3; యెషయా 44:6; ప్రకటన 1:17; 22:13; యోవేలు 2:32; అపొ. 2:21ను పోల్చి చూడు). [3]"ఆదిసంభూతుడు" అనేది మహా ఘనతతో పొత్తు కలిగియుంది. ప్రధానునియొక్క ఘనత దానికి లభిస్తుంది, కుటుంబములోని జ్యేష్ఠుడు రెండంతల సన్మానం పొందినట్టు. ఆ పదము అంతస్థుయొక్క ఘనతను కూడా సూచిస్తుంది. ప్రభువైన యేసు ఈ రెండింటిలో "ఆదిసంభూతుడై" యున్నాడు: ఆయన మృతులలోనుండి లేచుటలో మనకు ముందుగా నున్నవాడు (కొలస్సీ. 1:18), మరియు దేవుడు ఆయనను హెచ్చించి, అన్నిటికంటే ప్రథమ స్థానాన్ని యిచ్చాడు (హెబ్రీ. 1:6). [4]The New World Translation లేఖనముల సరియైన తర్జుమా కాదు, ఒక మతశాఖ సంబంధమైన గుంపుయొక్క అనుకూలమైన తర్జుమాగా

రూపొందించినదై వారి ఉపదేశమునకు సపోర్టుగా చేయబడినదై ఉంది. యోహాను 1:1ని అది యిలా తర్జుమా చేస్తుంది: "ఆదిలో వాక్యముండెను, మరియు వాక్యము దేవునితో ఉండెను, మరియు వాక్యము దేవతయైయుండెను." అదే పాండిత్యముగా చెప్పబడింది, యోహాను 1:6ను యిలా తర్జుమా చేసింది: "దేవత యొద్దనుండి పంపబడిన ఒక మనుష్యుడుండెను, అతని పేరు యోహాను." ఈ తర్జుమా యేసును దేవతలలో ఒక దేవతగా చేసింది. New World versionలో అనేక దైవములలో దేవుని ఒకనిగా చేస్తుంది. [5]*Arche* అని కొలస్సీ. 1:18 లోనిది, "ప్రారంభించే వ్యక్తిగాని, వరుస క్రమములోని మొదటి వ్యక్తి లేక వస్తువు, నాయకుడు" (C. G. Wilke and Wilibald Grimm, *A Greek - English Lexicon of the New Testament,* trans. and rev. Joseph H. Thayer [Edinburgh, Scotland: T. & T. Clark, 1901; reprint ed., Grand Rapids, Mich. : Zondervan Publishing House, 1973], 76-77). It means "beginning" in the sense of "origin" (Walter Bauer, *A Greek - English Lexicon of the New Testament and Other Early Christian Literature,* 2d ed., rev. William F. Arndt, F. Wilbur Gingrich, and Frederick W. Danker [Chicago, III. : University of Chicago Press, 1979], 111). [6]*Arche* ప్రకటన 3:14: "that by which anything begins to be, the origin, active cause" (ఏది ఆరంభం కావాలన్నా, మూలం, మూలం పనిచేసిన కారణం లేక జరిగించినది). (Thayer, 77); అంటే, "మొదటి కారణం లేక మూలకారణం" (Arndt, Gingrich, and Danker, 111). Arndt, Gingrich, and Danker, "భాషా రూపంగా మొదటిగా సృజింపబడిన" అనేది భాషను బట్టి సాధ్యమేగాని, ప్రకటన 21:6లో కూడా తండ్రిని గూర్చి అని ఉపయోగించబడింది – భాషకు ఏది సాధ్యమైనా, లేఖనానుసారంగాను, తార్కికంగాను ఒకటి మాత్రమే నిజం: "తొలి కారణం" (లేక మూల కారణం) అనేది ఆ పదానికి అర్థమైయుంది. [7]"ఆదియు అంతము" అనే పదాలు ప్రకటన 22:13లో క్రీస్తుకు, 21:6 తండ్రికిని సూచింపబడ్డాయి. [8]తండ్రి (కీర్తన. 90:1, 2), కుమారుడు (మీకా 5:2; హెబ్రీ. 13:8), ఆత్మ (హెబ్రీ 9:14), అనే వారు నిత్యులు. [9]"begotten" అని KJVలోను, American Standard Versionలోను ఉన్నపదం తప్పు తుర్జమాయైయుంటుంది. ఎందుకంటే, యోహాను 1:18; 3:16, 18; 1 యోహాను 4:9ల్లో గ్రీకునందు ఆ పదం కన్పించదు. దానికి బదులు, "రకము" అనే దానికి గ్రీకు పదము మరియు "మాత్రమే" ("only") అనేదానికి గ్రీకు పదాలున్నాయి. కొన్ని తర్జుమాలలో ఆ రెండు గ్రీకు పదాలకు సరియైన తర్జుమాలను లూకా 7:12; 8:42; 9:38 ("only") మరియు మార్కు 9:29 ("kind") చూడము. [10]Arthur Cushman McGiffert, *A History of Christian Thought* [New York: Charles Scribner's Sons, 1954], 1:233.

[11]ప్రత్యేకించి, యెషయా 9:6; యోహాను 3:13; 10:30; 14:9; 2 కొరింథీ. 5:19; కొలస్సీ. 2:9లను వారు అపార్థం చేస్తారు "ఒక దేవునిలో ఒక వ్యక్తి" అనే భావనపై G. K. Wallace and Ray Vaughn మధ్య డిబేట్ జరిగింది. (Wallace - Vaughn Debate, 3d ed. [Oklahoma City: Telegram Book Co. , 1972]). [12]The Septuagint (LXX) కీర్తన. 33:6లో "*to logo tou Kuriou*" (ప్రభువు యొక్క వాక్కు చేత) అని ఉంది. [13]Septuagint లో *logos* అని ఉంది. [14]"maiden" లేక "కన్య" అనే యెషయా 7:14 (హెబ్రీ.: '*almah*) శారీరకంగా వయస్సు వచ్చిన యువతి అనేది పరిశుద్ధాత్మయొక్క సాధారణమైన ప్రయోగమైయుంది. క్రీ. పూ. 735లో, బాగుగా ఎరుకైన వయస్సు వచ్చిన యువతి (పురుషుని ఎరిగినదై) ఇమ్మానుయేలు అని పేరు పెట్టడానికి కుమారుని కంటుంది (కాని ఆయన నిజంగా ఇమ్మానుయేలే). యెషయా 7:14 యొక్క ఆత్మచే నడిపింపబడిన భాష, క్రీ. పూ. ఎనిమిదవ శతాబ్దంలో అద్భుత సంబంధంకాని జన్మ జరుగుతుందనిన్నీ, క్రీ. శ. మొదటి శతాబ్దంలో అద్భుత సంబంధమైన జన్మ జరుగుతుందనిన్నీ వర్ణించుతుంది. (క్రీ. పూ. ఎనిమిదవ శతాబ్దంలో యుక్త వయస్కురాలైన యువతి "పురుషుని ఎరుగవలసియుంది," ఎందుకంటే ఆ శతాబ్దంలో కన్య గర్భమందు జన్మలేదు.) [15]McGiffert, 1:52.

# రాబోవు వాని యొక్క రూపము

### (రోమా 5:12-21; 1 కొరింథీ. 15:20-26, 45-49)

### ఆదాముకు క్రీస్తుకు మధ్యగల పోలికలు:

| ఆదాము . . . | క్రీస్తు . . . |
|---|---|
| అద్భుతరీతిగా సృజింపబడ్డాడు (ఆది. 2:7) | కన్య గర్భమందు అద్భుతరీతిగా జన్మించాడు (యెషయా 7:14; మత్తయి 1:23) |
| నరుడు, శరీరానికి సంబంధించినవాడు (1 కొరింథీ. 15:45) | నరుడుగా, రక్తమాంసాలతో ఉన్నవాడు (రోమా 8:3; గలతీ. 4:4; ఫిలిప్పీ. 2:7) |
| దేవుని కుమారుడని పిలువబడ్డాడు (ఆది. 1:27; 6:2) | ఆయన దేవుని కుమారుడు (లూకా 3:38; యోహాను 3:16) |
| సృజింపబడినప్పుడు పరిపూర్ణుడు (ఆది. 1:31; యెహెజ్కేలు 28:15; మత్తయి 19:14) | పరిపూర్ణుడు (హెబ్రీ. 4:15; 5:9) |

### ఆదాముకు క్రీస్తుకుగల తారతమ్యాలు:

| ఆదాము . . . | క్రీస్తు . . . |
|---|---|
| "మొదటి మానవుడు" (1 కొరింథీ. 15:45, 47) | "రెండవ ఆదాము" (1 కొరింథీ. 15:47) |
| పరిపూర్ణమైన లోకంలోనికి వచ్చాడు (ఆది. 1:31) | శపింపబడిన లోకంలోనికి వచ్చాడు (ఆది. 3:17) |
| పాపి అయ్యాడు (రోమా 5:14) | పాప రహితుడుగా ఉన్నాడు (హెబ్రీ. 4:15; 7:26) |
| పాపాన్ని తెచ్చాడు (రోమా 5:12) | పాపక్షమాపణను కొనివచ్చాడు (అపో. 10:43) |
| దేవునిచే శిక్షింపబడ్డాడు (రోమా 5:16) | దేవునిచే దీవించబడ్డాడు (మత్తయి 3:17; యోహాను 8:29 చూడు) |
| పాపపు ఏలుబడిలో ఉన్నాడు (రోమా 5:21) | కృపయొక్క ఏలుబడిలో ఉన్నాడు (రోమా 5:21) |
| జీవవృక్షంనుండి మనలను వేరు చేశాడు (ఆది. 3:24) | మనలను జీవవృక్షము వద్దకు తెస్తాడు (ప్రకటన 22:1, 2) |
| అందరికి మరణాన్ని తెచ్చాడు (రోమా 5:15, 17; 1 కొరింథీ. 15:21, 22, 45) | అందరికి పునరుత్థానాన్ని తెస్తాడు (యోహాను 10:10; 11:25; 1 కొరింథీ. 15:23-26) |
| భూసంబంధి (1 కొరింథీ. 15:45, 47, 48) | పరలోక సంబంధి (1 కొరింథీ. 15:47) |

పాపము, పరలోకానికి సంబంధించినప్పుడు, క్రీస్తుయొక్క దీవెనలు షరత్తులతో ఉంటాయి. జనులు ఆయన దీవెనలను పొందడానికి అవకాశముంది: "మరణము ఒకని అపరాధమూలమున వచ్చినదై ఆ యొకని ద్వారానే యేలినయెడల కృపాబాహుళ్యమును నీతిదానమును పొందువారు జీవముగలవారై, మరి నిశ్చయముగా యేసు క్రీస్తను ఒకని ద్వారానే యేలుదురు" (రోమా 5:17). ఆయన దీవెనను వారు తృణీకరింపవచ్చు కూడా: "నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరింపని వానికి తీర్పు తీర్చువాడొకడు కలడు; నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పు తీర్చును" (యోహాను 12:48).